# పాఠశాల సంసిద్ధత కార్యక్రమం

ద్యా సం॥లో పాఠశాలలు ప్రారంభమైన రోజు నుండి 45 రోజుల పాటు 1వ తరగతిలో కొత్తగా పాఠశాలలో చేరిన ద్యార్థులకు ఈ కార్యక్రమం ఉద్దేశించబడింది. (జూన్ 15 నుండి జూలై 31 వరకు).

## కార్యక్రమ లక్ష్యాలు

- పూర్వ ప్రాథ ుక ద్యను పూర్తి చేసి 1వ తరగతిలో అడుగిడిన పిల్లలను పాఠశాలకు మానసికంగా సంసిద్ధం చేయడం.
- అలాగే నూతనంగా పాఠశాలలో 1వ తరగతిలో చేరిన పిల్లలందరినీ ఆహ్లాదకరమైన వాతావరణంతో పాఠశాలకు మానసికంగా సంసిద్ధులను చేయడం.

## శిక్షణా కార్యక్రమం

- ప్రాథ ుక మరియు ప్రాథ ుకోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులకు టెలికాన్ఫరెన్స్ ద్వారా కార్యక్రమము యొక్క మౌళిక అంశాలపై ఒకరోజు శిక్షణ.

## కార్యక్రమం అమలు

- పాఠశాల ప్రారంభం నాటికి పాఠశాలను మరియు ముఖ్యంగా ఒకటవ తరగతి గది గోడలపై ధ రకాల పక్షులు, జంతువులు, పూలు, కా ుక్స్ చిత్రాలు, బొమ్మలను తరగతి గది గోడలపై ప్రదర్శించి ఆకర్షణీయంగా, ఆసక్తికరంగా తీర్చిదిద్దాలి.
- ధ రకాల ఆట వస్తువులు, బొమ్మలు, చిత్రకథల పుస్తకాలను తరగతి గదిలో పిల్లలకు అందుబాటులో ఉంచాలి.

- తరగతి గదిలోను మరియు బయట పిల్లలు ఆటలు ఆడుకునేందుకు అవకాశం కల్పించడం ద్వారా వారు పాఠశాలకు ప్రతి రోజు ఉత్సాహంగా హాజరగునట్లు చూడాలి.

- ఆటలు, పాటలు, కథల ద్వారా పిల్లలందరూ స్వేచ్ఛగా, నిర్భయంగా తరగతి గదిలో, పాఠశాలలో బోధనాభ్యసన కార్యక్రమాలలో నిమగ్నమయ్యేలా చూడాలి.

- వానచినుకులు 1 నుండి 40 పుస్తకాలను తరగతి గదిలో నిత్యం నియోగించాలి. వాటి ద్వారా చిత్రాలు, సన్నివేశాల ఆధారంగా మాట్లాడించాలి. పదాల గ్రాఫిక్ రీడింగ్ చేయించాలి.

- పాఠశాల సంసిద్ధతకు సంబంధించిన ధ రకాల సామగ్రిని అంగన్‌వాడీల సహకారంతో రూపొందించుకోవాలి. సమకూర్చుకోవాలి. 1, 2 తరగతులకు ప్రత్యేకంగా రూపొందించబడిన గణిత కిట్‌ను (సరఫరా చేసిన హైద్రాబాద్, నల్గొండ జిల్లాలోని పాఠశాలల్లో నియోగించాలి.

- చిత్రాలు, బొమ్మల ద్వారా పిల్లలు చదవడంపై సంఖ్యలకు సంబంధించి గణిత పూర్వభావనలపై క్రమక్రమంగా దృష్టి సారించాలి.

- బొమ్మలు, చిత్రాలు, ధ ఆకారాలను గీయడం, చిత్తురాత, రంగులు వేయడం, బంకమట్టి పిసకడం, బంకమట్టి లేదా మైనంతో బొమ్మలు చేయించడం. ద్వారా పిల్లల మానసిక - చలనాత్మక రంగాల అభివృద్ధి జరగాలి.

- 1వ తరగతి బోధించే ఉపాధ్యాయులు పాఠశాల ప్రారంభం నాటికే 45 రోజులకు సంబంధించి పాఠశాలలో, తరగతి గదిలో నిర్వహించదలచిన కృత్యాలు, సామగ్రితో రోజు వారీ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలి.

# తరగతి సంసిద్ధతా కార్యక్రమం

## కార్యక్రమ వివరాలు :

- విద్యా సం॥లో జూన్ 15 నుండి జూలై 31 వరకు 45 రోజులు 2వ తరగతి నుండి 8వ తరగతి వరకు విద్యార్థులందరు తరగతి స్థాయి సాధించుటకు ఉద్దేశింపబడిన కార్యక్రమం తరగతి సంసిద్ధతా కార్యక్రమం.
- 2 నుండి 8 తరగతులకు చెందిన విద్యార్థులందరూ కింది తరగతులకు చెందిన విషయం వారీ తప్పక అవసరమైన ముఖ్యమైన సామర్థ్యాలు / అంశాలను సాధించి ప్రస్తుతం చదువుతున్న తరగతికి సంసిద్ధులను చేయడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం.

## శిక్షణ :

తరగతి సంసిద్ధతా కార్యక్రమం గురించి ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు (8వ తరగతి వరకు), ప్రధానోపాధ్యాయులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల రిసోర్స్ పర్సన్స్, మండల విద్యాధికారులకు టెలికాన్ఫరెన్స్ ద్వారా ఒక రోజు శిక్షణ నిర్వహించబడును.

## పూర్వ పరీక్ష

- జూన్ 13వ తేదీ నాడు 2 నుండి 8 తరగతుల విద్యార్థులకు అన్ని విషయాలకు వారి స్థాయిని తెలుసుకునేందుకు పూర్వ పరీక్ష (Pre Test) నిర్వహించాలి.
- అన్ని విషయాలలోని సామర్థ్యాలలో స్థాయిని గురించి ఒక రిజిష్టర్‌లో విద్యార్థి వారీగా నమోదు చేయాలి.
- జూన్ 14 నాటికి పూర్వ పరీక్ష ఆధారంగా వివిధ విషయాలలో విద్యార్థుల స్థాయిని విశ్లేషించాలి.

- విద్యార్థుల స్థాయిల ఆధారంగా 45 రోజుల కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని తగిన బోధనాభ్యసన ప్రక్రియలను ఉపాధ్యాయులు నిర్వహించాలి.

## కాలనిర్ణయ పట్టిక

- ప్రతి రోజు ఉదయం నాలుగు పీరియడ్లు వరుసగా తెలుగు, గణితం, ఆంగ్లం, పరిసరాల విజ్ఞాన పాఠ్యాంశాలకు సంబంధించి పాఠ్యపుస్తకాల ఆధారంగా బోధనాభ్యసన నిర్వహించాలి. మధ్యాహ్నం రెండు పీరియడ్లు తెలుగు, గణితానికి సంబంధించి ఆయా తరగతుల స్థాయి సాధనకు తరగతి సంసిద్ధతా కార్యక్రమం నిర్వహించాలి. చివరి పీరియడ్‌లోని వారం మొదటి మూడు రోజుల ఆంగ్లము,
    - ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లోని మొత్తం 8 పీరియడ్లలో గణితం, ఆంగ్లం విషయాలకు రెండు పీరియడ్లు కేటాయించాలి. ఒక పీరియడ్‌లో పాఠ్యపుస్తకం ఆధారంగా మరొక పీరియడ్‌లో తరగతి స్థాయి సాధనకు అవసరమైన తరగతి సంసిద్ధతా కార్యక్రమాలు నిర్వహించాలి. మిగిలిన నాలుగు పీరియడ్లను తెలుగు, హిందీ, సామాన్యశాస్త్రం, సాంఘికశాస్త్రాలకు కేటాయించాలి. వారంలో మొదటి మూడు రోజులు పాఠ్యపుస్తకం ఆధారంగా, చివరి మూడు రోజులు తరగతి స్థాయి సాధనా కార్యక్రమాలు తెలుగు, హిందీ, సామాన్యశాస్త్రం, సాంఘికశాస్త్రాలకు సంబంధించి నిర్వహించాలి.

## కార్యాచరణ ప్రణాళిక అమలు

- విద్యార్థుల స్థాయి పెంపుదలకు ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్న వివిధ రకాల బోధనాభ్యసన సామగ్రి, అభ్యాస దీపికలు, ప్రత్యేకంగా రూపొందించిన సామగ్రిని వినియోగించాలి.
- ప్రాథమిక స్థాయి వారికి గతంలో అందజేయబడిన సంసిద్ధతా కార్డులు, Easy English Cards స్నేహబాల కార్డులు, బాలసాహిత్యం, వేసవిబడి, 40 రోజుల కార్యాచరణ

WWW.UTFCHITTOOR.TK

ప్రణాళిక, కరదీపికలు, ప్రత్యేక ఆవాస శిక్షణా కేంద్రాలకు రూపొందించిన పుస్తకాలను వినియోగించాలి.

## అంత్యపరీక్ష

- జూన్ 15 నుండి జూలై 31 వరకు 45 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలుపరచిన తర్వాత అంత్యపరీక్ష (Post Test) నిర్వహించాలి. విద్యార్థుల స్థాయిని, ప్రగతిని అంచనా వేయాలి. ఫలితాలను విశ్లేషించాలి.
- పూర్వ పరీక్ష అనంతరం స్థాయిని నమోదు చేసిన రిజిష్టరులోనే అంత్యపరీక్ష వివరాలను విద్యార్థి వారీగా నమోదు చేయాలి.

## తదుపరి కార్యాచరణ

- ఆగష్టు 1 నుండి ప్రాథమిక తరగతులకు మొదటి సెషన్ 90 ని॥లలో 45 ని॥లు రెగ్యులర్ సిలబస్, తదుపరి 45 ని॥లు స్థాయికి తగిన బోధనా వ్యూహాలు అమలు చేయాలి.
- ప్రాథమికోన్నత, ఉన్నత తరగతులకు ప్రతి సబ్జెక్టుకు వారానికి రెండు పీరియడ్లు కేటాయించి స్థాయి లేని విద్యార్థులకు ప్రత్యేక బోధనా వ్యూహాలు అమలు చేయాలి. పాఠశాల పనివేళలకు ముందు, తర్వాత ప్రత్యేక తరగతులు నిర్వహించాలి.

## కార్యక్రమ పర్యవేక్షణ

పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్, మండల రిసోర్స్ పర్సన్స్, మండల విద్యాధికారి తమ పరిధిలోని అన్ని పాఠశాలల్లో కింది వాటిని రెగ్యులర్‌గా పర్యవేక్షించాలి.

- పూర్వ పరీక్ష
- విద్యార్థుల స్థాయి నమోదు, ఫలితాల విశ్లేషణ
- కార్యాచరణ ప్రణాళిక అమలు తీరు

- ఉపాధ్యాయ సమీక్ష
- ఉపయోగిస్తున్న సామగ్రి
- విద్యార్థుల ప్రగతి
- అంత్యపరీక్ష
- విద్యార్థుల స్థాయి నమోదు, ఫలితాల విశ్లేషణ
- ప్రగతి
- పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో ప్రతి వారాంతంలో సమీక్ష నిర్వహించాలి. సమీక్షించిన అంశాలు రిజిష్టర్లో నమోదు చేయాలి.
- జూలై మాసంలో నిర్వహించే స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ప్రగతిని సమీక్షించాలి.
- ప్రతి 15 రోజులకు ఒకసారి మండల విద్యాధికారులు ప్రధానోపాధ్యాయులను సమీక్షించాలి.
- జిల్లా ప్రాజెక్టు కార్యాలయం వారు ప్రతి 15 రోజులకు ఒకసారి మండల విద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాలి.
- రాష్ట్ర ప్రాజెక్టు కార్యాలయం వారు జిల్లాల్లోని పాఠశాలలను సందర్శించి కార్యక్రమాన్ని పరిశీలిస్తారు.
- కార్యక్రమ అనంతరం ప్రగతిని రాష్ట్ర ప్రాజెక్టు కార్యాలయం వారు సమీక్షిస్తారు.
- తరగతి సంసిద్ధతా కార్యక్రమం అమలు అనంతరం కనీసం 90 శాతం విద్యార్థులు వారి తరగతికి నిర్దేశించిన స్థాయి సాధించగలగాలి.